## జిల్లా కాంగ్రెస్ కమిటీ లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దారావత్ భద్రు నాయక్



**సింగరేణి ప్రతినిధి, ఆగస్టు 28 (వార్త సంధ్య )**
ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ లో, సింగరేణి మండల సీనియర్ నాయకులు, పొలంపల్లి మాజీ సర్పంచ్ దారావత్ భద్రు నాయక్ కు జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి గా పార్టీ అది నాయకత్వం అవకాశం కల్పించింది, నమ్ముకున్న పార్టీ ను విడకుండా ఎల్లప్పుడూ కాంగ్రెస్ కార్యకర్తల కు అండగా నిలిచిన భద్రు నాయక్, పార్టీ విధానాలను ప్రజల్లో తీసుకువెళ్లి పార్టీ సమస్త గత నిర్మాణం లో కీలక పాత్ర పోషిస్తూ, ప్రజాప్రభుత్వ పథకాలను ప్రజల్లో అవగాహనా కల్పిస్తూ పార్టీ ను బలోపేతం చేస్తున్నారు,
జిల్లా కమిటీ లో ఎన్నికైన దారావత్ భద్రు నాయక్ ను భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్, జిల్లా నాయకులు భీముడు నాయక్, మండల నాయకులు భగవాన్ దాస్, రాందాస్ నాయక్ తారాచంద్, బాబు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు హర్ష నాయక్, మండల పార్టీ కో ఆర్డినేటర్ గాంధీ, ఉప సర్పంచ్ భిక్కులాల్, ఈర్య నాయక్, మోతిలాల్, మహేష్, సుమ, పద్మ, భూలి, జ్యోతి, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు

## ఎర్రగడ్డ డివిజన్ అభివృద్ధికి పెద్దపీట..

-పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే..
-జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్






**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) ఆగస్టు 28**
ఆధ్వర్యంలో ఎర్రగడ్డ డివిజన్‌లో రూ.62.70 లక్షల విలువైన పలు అభివృద్ధి పనులకు నేడు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు..
ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుద్ధ్యం, పాదచారుల భద్రతను మెరుగుపరిచే లక్ష్యంతో ఈ పనులను చేపట్టామన్నారు.. జహీరా గుల్షన్ బాగ్‌లో రూ.7 లక్షలతో సీసీ రోడ్డు, ముకేష్ షాప్ ఎదురుగా ఉన్న లేన్‌లో నీటి నిల్వ సమస్యకు పరిష్కారంగా రూ.31 లక్షలతో పైప్‌లైన్, వర్షపు నీటి డ్రైనేజీ వ్యవస్థతో పాటు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు.. అదేవిధంగా ఐఏ కన్వెన్షన్ వద్ద రూ.5 లక్షలతో నూతన సీసీ రోడ్డు, కల్పతరువు వద్ద రూ.19.70 లక్షలతో పాదచారుల సౌకర్యం కోసం ఫుట్‌పాత్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ వి. నవీన్ యాదవ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరిచి, స్థానిక సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు నిరంతరం కృషి చేస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు..

## మహాధర్నా విజయవంతం -- ఉద్యోగులకు ఉద్యమ అభినందనలు



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య)ఆగస్టు 28 :**
రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు 27న ఇందిరా పార్క్, హైదరాబాద్‌లో నిర్వహించిన భారీ మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన హైదరాబాద్ జిల్లా, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ నగర శాఖల ఉద్యోగులు, అధికారులు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు పెన్షనర్లకు హృదయపూర్వక ఉద్యమ అభినందనలు. ఈ మహాధర్నాకు హైదరాబాద్ నగరం, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నలుమూలల నుంచి దాదాపు 9,000 మంది హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సిటీ చైర్మన్ కట్కూరి శ్రీకాంత్, హైదరాబాద్ జిల్లా చైర్మన్ విక్రమ్, రంగారెడ్డి జిల్లా చైర్మన్ శ్రీ వూటు యశ్వంత్, హైదరాబాద్ సిటీ కన్వీనర్ డా. జి. గండూరి వెంకటేష్, జిల్లా కన్వీనర్ ఎం బి కృష్ణ యాదవ్, రంగారెడ్డి జిల్లా కన్వీనర్ డా. కె రామారావు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు, ఉద్యమ అభినందనలు తెలిపారు.
ఉద్యోగుల ఐక్యతే మన బలం -- న్యాయమైన డిమాండ్ల సాధనే మన లక్ష్యం.

## జై స్వరాజ్ పార్టీ చిట్యాల మండల అధ్యక్షుడిగా నర్రి నర్సింహా నియామకం



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) ఆగస్టు 28**
చిట్యాల: జై స్వరాజ్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసి, గ్రామ స్వరాజ్య ఉద్యమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు పార్టీ అధిష్ఠానం చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా నల్లగొండ జిల్లా చిట్యాల మండల అధ్యక్షుడిగా తాళ్లవెల్లంల గ్రామానికి చెందిన నర్రి నర్సింహాను జై స్వరాజ్ పార్టీ జాతీయ అధ్యక్షుడు శ్రీ రాజయోగి కాసాని శ్రీనివాసరావు గౌడ నియమించారు.
నర్రి నర్సింహా జనగాం వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో జై స్వరాజ్ పార్టీలో చేరి, పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని జాతీయ అధ్యక్షుడు కాసాని శ్రీనివాసరావు గౌడ చేతుల మీదుగా స్వీకరించారు. అనంతరం ఆయనకు చిట్యాల మండల అధ్యక్ష బాధ్యతలను కాసాని శ్రీనివాసరావు గౌడ అందజేశారు.
ఈ సందర్భంగా కాసాని శ్రీనివాసరావు గౌడ మాట్లాడుతూ, గ్రామ స్వరాజ్యమే దేశ అభివృద్ధికి పునాది అని అన్నారు. ప్రతి గ్రామంలో ప్రజలను చైతన్యవంతులను చేసి, గ్రామస్థాయిలో ప్రజల భాగస్వామ్యంతో పాలన సాగించే దిశగా జై స్వరాజ్ పార్టీ ముందుకు సాగుతోందని తెలిపారు.
నర్రి నర్సింహా తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, చిట్యాల మండలంలోని ప్రతి గ్రామానికి పార్టీ సిద్ధాంతాలను, గ్రామ స్వరాజ్య ఉద్యమ లక్ష్యాలను తీసుకెళ్లాలని సూచించారు. యువత, మహిళలు, రైతులు, కార్మికులు, పేదలు, సామాన్య ప్రజలను ఉద్యమంలో భాగస్వాములను చేసి పార్టీని మండలస్థాయిలో బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.
"మన రాజ్యం -- మనం ఏలుదాం" అనే లక్ష్యంతో గ్రామ స్వరాజ్య ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కాసాని శ్రీనివాసరావు గౌడ కోరారు.
ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ జనగాం వెంకటేష్ గౌడ్, జై స్వరాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వానికి మారుపేరుగా నిలిచిన చీకటిమామిడి సర్పంచ్ జీడిమడ్ల సైదులు

వానరాయి గ్రామంలో మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించి ఆదర్శంగా నిలిచిన సర్పంచ్



**చీకటిమామిడి: ఆగస్టు - 28 (వార్త సంధ్య )**
మునుగోడు మండలం చీకటిమామిడి గ్రామంలో మానవత్వం ఇంకా బతికే ఉందని చాటిచెప్పేలా చీకటిమామిడి గ్రామ సర్పంచ్ జీడిమడ్ల సైదులు తన సేవా దృక్పథాన్ని మరోసారి చాటుకున్నారు. వానరాయి గ్రామంలో ఓ వ్యక్తి మృతి చెందిన విషయం తెలియగానే ఎలాంటి ఆలస్యం చేయకుండా వెంటనే స్పందించిన సర్పంచ్ సైదులు , గ్రామ పెద్దలతో కలిసి అక్కడికి చేరుకుని మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని, ఆపద సమయంలో అండగా నిలవడం తన బాధ్యతగా భావించిన సర్పంచ్ సైదులు గ్రామ పెద్దల సహకారంతో అంత్యక్రియలను పూర్తి చేయించారు. కష్టకాలంలో గౌరవప్రదమైన వీడ్కోలు కల్పించడం పట్ల స్థానికులు సర్పంచ్‌ను అభినందించారు.పదవులు, రాజకీయాలు, వ్యక్తిగత ప్రయోజనాలకు అతీతంగా ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన ప్రజాసేవ అనే సందేశాన్ని సర్పంచ్ జీడిమడ్ల సైదులు గారి చర్య చాటిచెప్పింది. గ్రామ ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావిస్తూ, అవసరమైన సమయంలో ముందుండి సహాయం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మనిషి చనిపోయిన తర్వాత కూడా అతనికి గౌరవం దక్కాలి.. ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలవాలి" అనే మానవతా విలువలను ఆచరణలో చూపించిన సర్పంచ్ జీడిమడ్ల సైదులు గారి సేవాభావం అందరికీ ఆదర్శంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ ఎంపల్ల సైదులు సీనియర్ నాయకులు మాధగోని రాములు, కర్నాటి యాదయ్య, తాటికొండ నరసింహ, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు

## చిన్న వయసులోనే సర్పంచ్‌గా దూసుకుపోతున్న నునావత్ కిరణ్.. ప్రజాసేవలో డైనమిక్ దూకుడు!





**సింగరేణి ప్రతినిధి , ఆగస్టు 28 (వార్త సంధ్య )**
ఖమ్మం జిల్లా సింగరేణి మండలం గంగారం తండా గ్రామపంచాయతీ సర్పంచ్‌గా నునావత్ కిరణ్ చిన్న వయసులోనే బాధ్యతలు చేపట్టి ప్రజాసేవలో తనదైన ముద్ర వేస్తున్నారు. గ్రామ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి చొరవ చూపుతూ చురుకైన సర్పంచ్‌గా ముందుకు సాగుతున్నారు.
గ్రామ అభివృద్ధి, పారిశుద్ధ్యం, మౌలిక వసతులు, ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పన వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ నునావత్ కిరణ్ పనిచేస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను స్వయంగా విని, వాటి పరిష్కారానికి అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని తెలిపారు.
చిన్న వయసులోనే సర్పంచ్ పదవి చేపట్టి ఉత్సాహంగా, డైనమిక్‌గా పనిచేస్తూ గ్రామాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న నునావత్ కిరణ్‌ను గ్రామస్తులు అభినందిస్తున్నారు. యువ నాయకత్వంతో గంగారం తండాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.
రాఖీ కట్టి శుభాకాంక్షలు
రాఖీ పౌర్ణమి సందర్భంగా గంగారం తండా ఉపసర్పంచ్ తేజావత్ శైలజ అజయ్ సర్పంచ్ నునావత్ కిరణ్‌కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. సోదరభావం, ఆత్మీయతకు ప్రతీకగా రాఖీ వేడుకను నిర్వహిస్తూ సర్పంచ్‌కు అభినందనలు తెలియజేశారు.


## కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**వార్తా సంధ్య కూకట్‌పల్లి :**
మహిళల సాధికారతకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది: బండి రమేష్ కూకట్పల్లి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ మహిళా నాయకురాళ్లు లికూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ కి రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మహిళలకు రక్షాబంధన్ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, మహిళలు అన్ని రంగాల్లో సాధికారత సాధించి, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. మహిళల అభ్యున్నతి, సంక్షేమం కోసం ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని ఆయన తెలిపారు. పార్టీలకు అతీతంగా మహిళలకు ఎలాంటి కష్టం వచ్చినా అండగా ఉంటానని, వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని బండి రమేష్ హామీ ఇచ్చారు. రాఖీ కట్టిన మహిళలను ఆత్మీయంగా ఆశీర్వదించిన బండి రమేష్ , మహిళలు కుటుంబంతో పాటు సమాజం, రాజకీయాలు, విద్య, ఉద్యోగం, వ్యాపారం తదితర అన్ని రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాఖీ పౌర్ణమి వేడుకల్లో ఆత్మీయత





**సింగరేణి ప్రతినిధి, ఆగస్టు 28 (వార్త సంధ్య ) కారేపల్లి:**
రాఖీ పౌర్ణమి సందర్భంగా కారేపల్లి మండల మాజీ ఎంపీటీసీ ఇమ్మడి తీరుపతి రావు , ఇమ్మడి రమాదేవి, కారేపల్లి మండల గౌడ సంఘ అధ్యక్షులు డాక్టర్ పొలగాని శ్రీనివాస్, పొలగాని మంగతాయిలకు, కారేపల్లి భరత్ నగర్ కాలనీకి చెందిన యువ నాయకుడు మద్దెల సాయికుమార్ తన సతీమణి మద్దెల నికితా రాఖీ కట్టి, స్వీట్లు తినిపించి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యుల మధ్య ఆత్మీయతను చాటుకుంటూ ఒకరికొకరు రాఖీలు కట్టుకుని, స్వీట్లు తినిపించుకున్నారు. అనంతరం వారి ఆశీస్సులు తీసుకున్నారు. అందరూ ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. రాఖీ పౌర్ణమి పండుగ కుటుంబ బంధాలను మరింత బలపరచాలని కోరుకున్నారు.

